యర్రగుంట్లలో చైన్ స్నాచింగ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని సీఎస్ఆర్ కాలనీలో ఆదివారం ఉదయం 5.30 గంటల ప్రాంతంలో చైన్‌స్నాచింగ్ ఘటన చోటుచేసుకుంది. కాలనీకి చెందిన మహిళ మార్నింగ్ వాక్ చేస్తుండగా దుండగులు ద్విచక్రవాహనంపై వచ్చి ఆమె మెడలోని 35గ్రాముల బంగారు గొలుసును లాక్కెళ్లారు. విషయం తెలుసుకున్న సీఐ ఈశ్వరయ్య, ఎస్ఐ కృష్ణంరాజు నాయక్‌లు ఘటనా స్థలికి వెళ్లి సంఘటన జరిగిన తీరుపై అడిగి తెలుసుకున్నారు. దుండగుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇక రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైప ల్యం చెందాయి అని, రాబోవు ఎన్నికల్లో నిరుద్యోగులు యువకులు, మేధావులు ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి.సుందర్రామరాజు పిలుపునిచ్చారు. ఆదివారం కడప నగరంలోని ఆల్ ఇండియా ఫార్వర్డ్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ పేద ప్రజల అభివృద్ధికి అడ్డంగా మారి దేశ వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆయన వాపోయారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో సామాన్యుడు గ్యాస్ పొయ్యి కొనలేని దుస్థితిలో ఉన్నారని, మరోపక్క విద్యుత్ సంస్కరణ బిల్లు పేరుతో రైతులను ప్రజలను తీవ్ర ఇబ్బందులు కు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చే ఐదు సంవత్సరాలు అవుతున్న కూడా ఇంతవరకు ఒక్క పోస్టులను కూడా భర్తీ చేయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. రాయలసీమ ప్రజలకు వరమైనటువంటి కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విషయంలో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం రెండు కూడా రాయలసీమ ప్రజానీకాన్ని మోసం చేశాయని, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి జీవన ఉపాధి అవకాశాలు దొరుకుతాయని కానీ అటువంటి ప్రయత్నాలు చేయకపోవడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు. జనవరిలో డీఎస్సీ నిర్వహిస్తానని చెప్పి హామీ ఇచ్చి ఐదు సంవత్సరాలవుతుంది నా కూడా ఇంతవరకు డీఎస్సీ నిర్వహించకపోవడం చాలా దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసిందని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి జైలు పాలుకు కృషి చేస్తున్నారని ఇలానే కొనసాగుతూ పోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు 2024 ఎన్నికలకు తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాకు రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ జిల్లా ఫార్వర్డ్ బ్లాక్ సీనియర్ నాయకులు గంగులయ్య,ఆంజినేయులు, లక్ష్మీనారాయణ, పవన్ కుమార్, సునీల్ కుమార్,పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర- కలికిరి : దేశాభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడమే మన్ కీ బాత్ ముఖ్య ఉద్దేశ్యమని కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ పాండురంగ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ సంద ర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కెవికె సమన్వయకర్త డాక్టర్ జీఎస్. పాండురంగ మాట్లాడుతూ ప్రతినెల చివరి ఆది వారం ఉదయం 11 గంటలకు దేశ అభివృద్ధిపై ప్రజలతో తమ అబి ప్రాయా లను పంచుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. రేడియో ద్వారా కేంద్ర ప్రభుత్వ పనితీరుతో పాటు దేశంలో పలువురు ప్రము ఖుల గొప్ప తనం గురించి ప్రస్థావిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కెవికె శాస్త్ర వేత్తలు, రైతులు, వ్యవసాయ పాలిటెక్నిక్, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కలికిరి : ఇటీవల రెండు వేర్వేరు ఘటనలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఎంపిపి నూర్జహాన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వి. ఫాజులుల్ల, పిడుగుపాటుతో మరణించిన జాహింగీర్ కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ప్రభుత్వ తరఫున వచ్చిన ఆర్థికసాయం రూ.1లక్ష, అనీఫాకు లక్ష రూపాయలు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంతోనే పేదవారికి న్యాయం జరుగుతుందని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తమకు సంప్రదించవచ్చని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-కలికిరి : పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి ప్రభుత్వం నిర్వహించే పాలిసెట్ - 23 ప్రవేశ" పరీక్షలు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కలికిరి నందు ఐదు పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో 1180 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని ఉదయం 10 గంటలకే పరీక్ష కేంద్రం వద్దకు రావాలని, 11 గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించరని తెలిపారు. పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ పాలిటెక్నిక్ కలికిరి, సికాం డిగ్రీ కాలేజ్ పీలేరు రోడ్డు, ఇండియన్ పబ్లిక్ స్కూల్, ఎంజెపి ఏపి బిసిడబ్ల్యూఆర్ స్కూల్ మదనపల్లి రోడ్డు, పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చర్ టెకలకోన కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారని విద్యార్థులు హాల్ టికెట్లతో పెన్సిల్, రబ్బరు, పెన్ను వెంట తెచ్చు కొని పరీక్ష కేంద్రాలకు రావాలని ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమ తించరని స్పష్టం చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించండి

విశాలాంధ్ర- కలికిరి : శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని ఇందిరమ్మ కాలనీ ప్రజలను కోరారు. పల్లెనిద్ర కార్యక్రమములో భాగంగా సిఐ పి.సురేశ్ కుమార్ కలికిరి టౌన్, ఇందిరమ్మ కాలనీ వాసులతో సమావేశము నిర్వహించారు. కాలనీలోని పలు సమస్యలపై చర్చించి, వారికి మైనర్లుకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, సైలెన్సర్లు లేకుండా ప్రమాద కరంగా, ఇతరులకు ఇబ్బంది కలిగేలా వాహనాలు నడప రాదని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమములో ఇందిరమ్మ కాలనీ వాసులు, వార్డు మెంబరు ఖాదర్ బాషా, కలికిరి ఎస్ఐ రహీముల్లా పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంపై శిక్షణ

విశాలాంధ్ర- కలికిరి : స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మండలంలోని అన్ని శాఖల అధికారులకు ఎంపిడిఒ గంగయ్య ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాల ఫిర్యాదుల పరిష్కారం పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ గంగయ్య మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన, కార్యక్రమాలపై వచ్చే ఫిర్యాదుల సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలి, ఎంత సమయంలోపల పరిష్కరించాలనే దానిపై శిక్షణ కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులకు, గ్రామస్థాయి కార్యదర్శులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎపిఒ సుజాత, ట్రాన్స్కో ఎఇ రెహమాన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన ఫిట్మెంట్ :ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్,బాలాజీ నగర్ కడప నందు ఏపీ ఎస్‌టిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి హాజరైనారు. సభను ఉద్దేశించి ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వం దగ్గరికి అనేక ఉపాధ్యాయ సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించడం జరిగిందన్నారు . ప్రభుత్వము అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఎంతో మంది జీవితంలో వెలుగు నింపింది అన్నారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్లు కూడా ఇప్పించడం జరిగిందన్నారు.ఎప్పుడు లేని విధంగా ఎన్నో రోజుల నుంచి పెండింగ్ ఉన్నటువంటి ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల సమస్యలను కొలిక్కితెచ్చి ఎంఈఓ 1 ,2 ద్వారా పరిష్కరించి వారికి ప్రమోషన్ వచ్చే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నాడు నేడు ద్వారా బడులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం ముందుంది అన్నారు. విద్యార్థులకు జగనన్న విద్యా కానుక మరియు జగనన్న గోరుముద్ద మొదలు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వము విద్యార్థులకు మెరుగైన వసతులను మరియు మెరుగైన విద్యను పోషకాలను అందిస్తుందన్నారు. 12వ పిఆర్సి ద్వారా ఉపాధ్యాయులకు మెరుగైన ఫిట్మెంట్ అందేలా కృషి చేస్తానన్నారు.ఏపీ ఎస్టిఎఫ్ యూనియన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర బంద్ చేస్తూ అభివృద్ధి కావడం చాలా సంతోషం అన్నారు.ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వము సిపిఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. 12వ పిఆర్సి కమిటీ ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన ఫిట్మెంట్ 42% తగ్గకుండా ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయులకు బదిలీల కోడలు నిర్వహించి ప్రతి సంవత్సరం మే నెలలో బదిలీలు జరపాలన్నారు. ఈ సమావేశంలో ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుదర్శన్ రెడ్డి, బాటని లెక్చరర్స్ శ్రీకాంత్ రెడ్డి, ఏపీ ఎస్‌టిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సి శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు యాదవ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తుపాకుల మురళి,మహిళ అధ్యక్షురాలు రామలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి రామ సుభాష్ రెడ్డి రాష్ట్ర నాయకులు ఆవుల శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య గౌరవ సలహాదారులు శంకరయ్య, జాన్ మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు.

విత్తనశుద్ధితో తెగుళ్ల నివారణ

విశాలాంధ్ర-కలికిరి : విత్తనశుద్ధితో పంట తెగుళ్లు, పురుగులను నివారించవచ్చునని కలికిరి కృషివిజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.ఎస్ పాండురంగ తెలి పారు. విత్తనశుద్ధితో కలిగే లాభాలుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు వివిధ పంటల్ని విత్తేటప్పుడు విత్తన శుద్ధి విధిగా చేయాలని సూచించారు. విత్తన శుద్ధి చేసేటప్పుడు చేతులకు గ్లౌస్, ముఖానికి మాస్క్ తప్ప నిసరిగా ధరించాలన్నారు. విత్తనం, నేల ద్వారా తెగుళ్లు సంక్రమించి మొక్కలు సాంద్రత తగ్గి దిగుబడులు తగ్గుతున్నాయని అన్నారు. దీని నివారణకు విత్తన శుద్ధి చేసుకున్న మొదటి ముప్పై రోజుల వరకు నేల ద్వారా, విత్తనం ద్వారా సంక్రమించే తెగుళ్ళను నివారించి సూచించిన మొక్కల సాంద్రత ఉండడం ద్వారా ఆశించిన దిగుబడులు వస్తాయని తెలిపారు. వరిలో కిలో విత్తనానికి 3 గ్రాములు కార్బెండజం 50 శాతం మందును కలిపి 24 గంటల తర్వాత నారుమడిలో చల్లుకోవాలని సూచించా రు. విత్తిన శుద్ధి చేసుకోవడం ద్వారా నేల నుంచి సంక్రమించే తెగుళ్లను నివారించి మొక్కల సాంద్రత బాగా ఉండి సూచించిన దిగుబడి వస్తుందని, మొదలు కుళ్ళు, వేరు కుళ్ళు, కాండం కుళ్ళు తెగుళ్లు ఎక్కువగా ఆశించే ప్రాంతాల్లో కిలో విత్తనానికి 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడీని పట్టించాలని సూచించారు.

బిల్లులు చెల్లించండి సారూ..!

విశాలాంధ్ర-గాలివీడు: తమకు సకా లంలో బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని జగన న్న కాలనీలో గృహా న్ని నిర్మించు కుంటున్న లబ్ధిదారాలు వెన్నపూస నారాయణమ్మ అధికారులకు విజ్ఞప్తి చేస్తోంది.వివరాల్లోకి వెళితే నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గాలివీడు మండలకేంద్రంలో స్థానికంగా నివాసముంటున్న వెన్నపూస కేశవరెడ్డి భార్య వెన్నపూస నారాయణమ్మకు గాలివీడు-2 సచివాలయం పరిధిలో అరవీటి వాండ్లపల్లె జగనన్న కాలనీలో ప్లాట్ నంబర్ 11 లో గృహనిర్మాణం కొరకు ప్రభుత్వం పట్టా మంజూరు చేసింది.లబ్ధిదారాలు మార్చి 20 వతేదీ నాటికి బెస్మెంట్ పనులు పూర్తి చేసి ఇప్పటికి నాలుగు మాసాలు కావస్తున్నా బిల్లులు చెల్లించడం లేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది.ఇదే విషయమై నారాయణమ్మ పలుమార్లు హౌసింగ్ కార్యాలయం సిబ్బందిని సంప్రదిస్తే కుంటి సాకులతో కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఎందుకింత నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆన్లైన్లో పరిశీలించగా అకౌంట్ నంబర్ స్థానంలో ఆధార్ నంబర్ ను తప్పుగా నమోదుచేశారు.రిమార్క్స్ కాలంలో పిఎఫ్ఎంఎస్ ను సరిచేస్తే సమస్య పరిష్కారమౌతుంది.అయితే హౌసింగ్ కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్ మాత్రం మామూళ్లు చెల్లిస్తే గానీ పిఎఫ్ఎంఎస్ జనరేట్ చేయ్యనని తెగేసి చెప్పినట్లుగా లబ్ధిదారాలు ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.తాము అప్పు చేసి మరీ బెస్మెంట్ పూర్తి చేశామని లబ్ధిదారాలు వాపోయారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సకాలంలో బిల్లులు పడేలా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఇంటి పట్టాల కోసం నిరసన

విశాలాంధ్ర-కురబలకోట : మండలంలోని ముదివేడు గ్రామం గొల్లపల్లెకు చెందిన దళితులు రెడ్డెన్న, ఆదిలక్ష్మి దంపతులు వారికి ఇచ్చిన ఇంటి పట్టాల స్థలాలను చూపాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. బాధిత దంపతుల కథనం మేరకు 12 ఏళ్ల క్రితం ముదివేడు కస్పాలో ఆదిలక్ష్మి అనే ఆమె పేరుతో రెండు ఇంటి పట్టాలు ఇచ్చారని తెలిపారు. వీటిని వారి సమీప బంధువు ఒకరికి ఒకరు అక్రమంగా అమ్ముకున్నట్లు బాధితులు చెబుతున్నారు. తమకు ఇంటి పట్టాలుగా ఇచ్చిన పట్టాలను తమకు స్వాధీనం చేయాలని ఒకటిన్నర సంవత్సరంగా రెవెన్యూ అధికారులతో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. న్యాయం కోసం అర్జీలు కూడా ఇచ్చినట్లు పేర్కొన్నారు. గురువారం కూడా ఇంటిపట్టాల వ్యవహారంపై తహశీల్దారు కార్యాలయంకు వచ్చామని, అక్కడి రెవెన్యూ అధికారి రోజూ ఇదేనా పని బయటకు పోండని వారిని గద్దించినట్లు చెప్పారు. న్యాయం కోసం అడిగితే బయటకు పొమ్మంటారా.. అంటూ కార్యాలయం ముందే దంపతులతో పాటు వారి ఆరు మంది ఆడబిడ్డలతో బైఠాయించి, వారి వెంట పెట్రోల్ బాటిల్ కూడా తెచ్చుకున్నారు. న్యాయం జరగకపోతే, పెట్రోల్ పోసుకుని చనిపోతామని హెచ్చరించారు. దీంతో కార్యాలయం వద్ద ఆందోళన ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులకు సమాచారం ఇచ్చారు.అక్కడి రెవెన్యూ ఉద్యోగులు జోక్యం చేసుకుని పెట్రోల్ బాటిల్ను స్వాధీనం చేసుకొని న్యాయం చేస్తామని హామీనిచ్చారు.

ముదివేడు రిజర్వాయర్ పనులు చేపట్టడంలో తగ్గేదేలే: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కురబలకోట : మూడు నియోజక వర్గాల ప్రజల ఆకాంక్ష ప్రతిష్టాత్మక ముది వేడు రిజర్వాయర్ పనులు చేపట్ట డంలో తగ్గేదేలేదని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. రిజర్వాయర్ వద్ద నియోజక వర్గ రైతులు, మహిళలతో పెద్ద ఎత్తున రైతు సదస్సు నిర్వహించారు. నియోజక వర్గంలోని నలు మూలల నుండి పెద్ద సంఖ్యలో రైతులతో పాటు వివిధ వర్గాల వారు విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదివేడు రిజర్వాయర్ తంబళ్లపల్లెతో పాటు పీలేరు, మదనపల్లె నియోజక వర్గాలకు వరమన్నారు. ఇలాంటి రిజర్వాయర్ పై గీన్ ట్రిబ్యునల్లో కేసు వేసి దీనిని అడ్డుకోవడం అభివృద్ధిని అడ్డు కోవడ "మేనన్నారు. ఈ రిజర్వాయర్ కు భూములతో పాటు ఊర్లు పోగొట్టుకుంటున్న రైతుల త్యాగాలను అవమానించినట్లేనన్నారు. రైతుల పొట్ట కొట్టి బాగుపడిన వారు చరిత్రలో లేరన్న విషయాన్ని బాబు గుర్తుంచుకోవాలన్నారు. నియోజక వర్గానికి గుండెకాయల చరిత్రలో ఈరిజర్వాయర్ మహా ఘట్టంగా నిలుస్తుందన్నారు. నియోజకవర్గ రూపురేఖలు మారుతాయన్నారు. చంద్రబాబు ఆయన తనయుడు లోకేష్ ప్రోద్భలంతో దీన్ని అడ్డుకున్నారని ఆరోపించారు. ఇలాంటి పనులు చేయడం కన్నా అభివృద్ధికి దోహదపడి ఉంటే మూడు రిజర్వాయర్ల ప్రారంభోత్సవానికి ఆయన్ను కూడా ఆహ్వానించి ఉండేవారమన్నారు. చంద్రబాబు కోరితే శిలా ఫలకాలపై ఆయన పేరు కూడా వేసి ఉండేవారమన్నారు.

టీడీపీ బీఎల్ఓలతో ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాంపై సమావేశం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు "ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమం" మాజి ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆదివారం ఒంటిమిట్టలోని షాదీఖానాలో బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. వారి విధి నిర్వహణపై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్ర భవిష్యత్తును 20 సంవత్సరాల వెనక్కి నెట్టివేశారని., ఇన్ని రోజులు ఎలాగోలా రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి కొద్దిపాటి పథకాలని, ఉద్యోగస్తులకు జీతాలని ఇస్తూ వచ్చారని కానీ గత ఆరు నెలల నుండి రాష్ట్రం పూర్తిగా దివాలా తీసింది అని మున్సిపాలిటీ పంచాయతీలలో పనిచేసే స్కావెంజర్స్ కు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్ర దుస్థితిని దృష్టిలో పెట్టుకో ఇక రాష్ట్రాన్ని నెట్టుకు రావడం కష్టమని తెలిసిపోయి ముందస్తు ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లుగా స్పష్టమవుతుందని అన్నారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ గ్రహించి ముందస్తు ఎన్నికలకు మేం కూడా సిద్ధమవుతు పార్టీ ఆదేశించిన వాటిని చేస్తూ ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నావని తెలిపారు. పార్టీ తరుపున నియమించిన బీఎల్ఏలు ముఖ్యంగా ఎలక్షన్ కమిషన్ నియమించిన బీఎల్ఓలతో కలిసి డోర్ టు డోర్ సర్వేలో పాల్గొనాలని అన్నారు. అలాగే ప్రతి బీఎల్ఏ వారి పరిధిలోని బూతులో పూర్తిస్థాయిలో వెరిఫై చేసి ఫామ్-6 ద్వారా కొత్త ఓటర్లను ఎక్కించడానికి, ఫామ్-7 ద్వారా చనిపోయి ఉన్నా, ఒకే వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉన్న, ఊర్లను విడిచి శాశ్వతంగా వెళ్లిపోయిన వాటిని తొలగించడానికి, ఫామ్-8 ద్వారా బయట నుండి వచ్చి ఇక్కడ స్థిరపడి ఉన్నవారికి అక్కడ ఓటుని ఇక్కడికి మార్చడం ఒంటి కార్యక్రమాలను చేయాలని తెలిపారు. అలాగే ఈ ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ఇవ్వటానికి హాజరైన పార్లమెంట్ పోల్ కోఆర్డినేటర్స్ మోదుగుల హరిప్రసాద్, మావిళ్ళ వెంకటేష్ మరియు అసెంబ్లీ ఆర్టిఎన్ కోఆర్డినేటర్ రాంప్రసాద్ కూడా పార్టీ నిర్దేశించిన వాళ్ళ కార్యక్రమాలపై బీఎల్ఓలు ఎలా పనిచేయాలని దానిపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టీడీపీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, రాజంపేట అసెంబ్లీ బీసీ సెల్ అధ్యక్షులు మీనుగ వెంకటరమణ, టీడీపీ ఉపాధ్యక్షులు గగ్గుటూరి మౌలాలి, టీడీపీ యువనాయకులు తుమ్మలకుంట ఈశ్వరయ్య, మామిళ్ల ఈశ్వరయ్య, మోదగల హరి, మామిళ్ల కృష్ణయ్య, కొత్తపల్లె వెంకటయ్య, మామిళ్ల శ్రీహరి, ఆంజనేయులు రెడ్డి, రాచపల్లె సురేష్‌రాజు, ఆలూరి వెంకటసుబ్బయ్య, నడుంపల్లి ఈశ్వర్‌రెడ్డి, శెట్టిపల్లె నరసింహులు, నరసన్నగారిపల్లె రామసుబ్బయ్య, ఒంటిమిట్ట మైనార్టీ నాయకుడు డాక్టర్ షేక్ జిలానీబాష, షఫీవుల్లా, అమానుల్లా, పెద్దఎత్తున టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కురుబలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

రాష్ట్ర కురబల విస్తృతస్థాయి సమావేశంలో నాయకులు

విశాలాంధ్ర- మదనపల్లెరురల్: రాయలసీమలో అధికసంఖ్యలో ఉన్నటువంటి కురబలకు అన్ని పార్టీలు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కురుబసంఘం రాష్ట్ర నాయకులు, రిటైర్డ్ జడ్జి కృష్ణప్ప తెలిపారు. ఆదివారం పట్టణంలోని అయోధ్యనగర్ శ్రీరామ కల్యాణమండపంలో రాష్ట్ర కురుబల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమానికి కర్నూలు, అనంతపురం, ఉమ్మడిచిత్తూరు, కడప జిల్లాలకు చెందిన కురబకుల ప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి కృష్ణప్ప మాట్లాడుతూ.. కురుబలలో ఐక్యత లేని కారణంగా తీవ్రంగా నష్టపోవడం జరుగుతోందని, అందరూ ఐకమత్యంతో ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. తమకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదని. సామాజికంగా, ఆర్థికంగా పైకి వచ్చేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కులు తమకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమలోని నాలుగు ఉమ్మడిజిల్లాల్లోని 36 నియోజకవర్గాల్లో కుప్పం నుంచి కర్నూలు వరకు 30లక్షలకు పైగా కురుబలు ఎన్నికల్లో గెలుపు, ఓటములు నిర్దేశించేస్థాయిలో కీలకంగా ఉన్నామన్నారు. అనంతపురంజిల్లాలో వైఎస్సార్ సీపీ 2 ఎమ్మెల్యేలు, 1 ఎంపీ, 1 బీసీ కమిషన్ మెంబర్ అవకాశం కల్పించిందని, కర్నూలు, ఉమ్మడి చిత్తూరుజిల్లాలో అత్యధికసంఖ్యలో కురుబలు ఉన్నప్పటికీ అవకాశాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. దేశజనాభాలో 50శాతానికి పైగా ఉన్న బీసీ జనాభాకు రాజ్యాంగపరంగా రావాల్సిన హక్కులు, సమాన అవకాశాలు దక్కడం లేదన్నారు. రాజకీయపార్టీలు అధికారంలోకి రావాలంటే బీసీల ఓట్లు కీలకమని, అయితే వారిని ఓటుబ్యాంకుగా గుర్తించడం తప్ప, రాజ్యాధికారం దిశగా తీసుకువెళ్లాలని ఎవ్వరూ ఆలోచించడం లేదన్నారు. కురుబలు ఇతర బీసీ కులాలతో సమన్వయం చేసుకుని రాజ్యాధికారం దిశగా ముందుకెళతామన్నారు. కురుబ రాష్ట్ర నాయకులు ఆరేళ్ల జయప్ప ఎ మాట్లాడుతూ.. గతంలో జడ్జికృష్ణప్ప అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ కొంతకాలం స్తబ్దుగా ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృతస్థాయి ఎ సమావేశాలు ఏర్పాటుచేసి కొత్తకమిటీ ఏర్పాటుచేస్తామన్నారు. కురబ కార్పొరేషన్ డైరెక్టర్ దండురామాంజులు, నాయకులు బెల్లేరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ.. కురుబల కులగురువు కనకదాస విగ్రహాలను ప్రతినియోజకవర్గంలో ఏర్పాటుచేసేందుకు స్థలాలను కేటాయించాలన్నారు. మాదాసి, మాదారి కురుబలకు రెవెన్యూ అధికారులు సర్టిఫికేట్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కురుబ సంఘ నాయకులు బోరంపల్లె ఆంజనేయులు, ఎన్.ఈశ్వరయ్య, నాగభూషణం, దొనస్వామి, బుల్లేలింగప్రసాద్, కనుగొండ్లరాజేష్, సామకోటి ఆదినారాయణ, జెడ్పీటీసీ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కురబలకోట : ముదివేడు రిజర్వాయర్ భూ నిర్వాసితులను ఆదుకుంటామని ఎమ్మెల్యే ద్వారనాథ్ రెడ్డి పేర్కొన్నారు. నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ కింద రూ.10 లక్షల చొప్పున నగదును అందిస్తామన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో భూనిర్వాసితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటు ప్రక్రియ జాప్యం కాగల అవకాశం ఉండడంతో ప్రత్యామ్నాయంగా ఒటిఎస్ ప్రతిపాదన ముందుకు తేవడం జరిగిందన్నారు. పది లక్షలతో ఇష్టం వచ్చిన చోట ఇళ్లు కట్టుకోవచ్చన్నారు. కుటుంబంలో మేజర్లు ఉంటే వారికి రూ.5 లక్షలు ఇవ్వడానికి ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని హామీనిచ్చారు. భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.100కోట్లు విడుదల చేసిందన్నారు. మరో వారంలోగా పరిహారం సొమ్మును నిర్వాసితుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం ప్రారంభమవుతుందని అన్నారు. శక్తికి మంచి ఆదుకోడానికి శాయశక్తులా కృషి చేస్తు న్నానన్నాని చెప్పారు. రిజర్వాయర్కు భూములిచ్చిన రైతుల త్యాగం ఎప్పటికీ మరు వలేనిదన్నారు. వారి రుణం ఎవ్వరూ తీర్చుకోలేరన్నారు. రిజర్వాయర్ పూర్తయితే ఏడాదికి మూడు పంటలు పండుతాయన్నారు.

ఇందిరమ్మ కాలనీలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర- కలికిరి : స్థానిక మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో వాటర్ ప్లాంట్ను ఎంపిపి వేంపల్లి నూర్జహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్కు ఎంపీ మిథున్రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహాయ సహకారాలతో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి వి.హరి, కార్య నిర్వాహక ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ను నిర్మించినట్లు తెలిపారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని మినరల్ ప్లాంట్ ద్వారా ప్రజలకు శుద్ధ తాగునీరు అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ కాలనీలో ఈ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఆర్ ప్లాంట్ను ప్రతి ఒక్కరూ సద్వి ని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజ లోక వర్ధన్, నాయకులు మూర్తి, ముస్లిం మైనార్టీ యువ నాయకులు వేంపల్లి ఫయాజ్, బావాజీ, సంఘమిత్ర కన్యాకుమారి పాల్గొన్నారు.

నిరుపేదలను ఆదుకోవడమే 'మానవత' ఉద్దేశం

విశాలాంధ్ర- వాల్మీకిపురం : సమాజంలోని నిరుపేదలను ఆదుకోవడమే మానవత సంస్థ ముఖ్య ఉద్దేశమని ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు క్రిష్ణమూర్తి అన్నారు. స్థానిక భగవాన్ సత్యసాయి సేవా మందిరంలో మండల అధ్యక్షులు బిడ్డల కేశవ రెడ్డి ఆధ్వర్యంలో నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడం కోసం సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. మానవుడిగా మన జీవితానికి పరిపూర్ణత చేకూరాలంటే కుటుంబం, స్వార్థం కాకుండా సమాజం కోసం సేవ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఫ్రీజర్ బాక్సులు, వైకుంఠ రథం, రోడ్డు పక్కన బల్లలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నీళ్లభాస్కర్, శంకర, చంద్ర, ఆనంద శెట్టి, లక్ష్మన్న, సత్య తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు మెరుగైన సదుపాయాలు

విశాలాంధ్ర-కలికిరి : హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు మెరుగైన సదుపాయాలు ప్రభుత్వం కనిపిస్తుందని ముస్లిం మైనార్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హజ్ యాత్రకు వెళ్లే ప్రాంగనాన్ని పరిశీలించి హజ్ యాత్రకు ఎర్పాట్లు సంతృప్తి కరంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. హజ్ యాత్రికులకోసం తాత్కా లిక హజ్ హౌసన్ను మెంబెర్ సిరాజుల్ ఉలూమ్ తో కలసి మదరసలో ఏర్పట్లను అయన పరిశిలించారు. ప్రాంగణమంతా తిరిగి స్థానిక హజ్ కమిటి సిబ్బందిని అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా అయన మాట్లడుతూ రాష్ట్రం నుంచి తొలిసారిగా హాజిలు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి పవిత్రమక్కా, మదీన నగరాలకు నేరుగా విమానాల్లో వెళున్నారన్నారని, టికెట్ ధరలో వ్యత్యాసం గురించి డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హజ్ కమిటి చైర్మన్ బి ఎస్ గౌసల్ అజాం సిఎం జగన్మోహనరెడ్డి దృష్టి కి తీసుకెళ్ళగానే అయన వ్యత్యాసం ప్రభుత్వం భరిస్తుందని చెప్పి, భారీ మొత్తన్ని హాజిల ఖాతాల్లో జమచేయడం ఒక అద్భుతం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు కమిటి సభ్యులు సయ్యద్ సుభానీ, హజ్ కమిటి సిబ్బంది పాల్గోన్నారు.

గుట్టాబాబు అధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆదేశాల మేరకు పాల ఏకరీల పోరుబాట కార్యక్రమం రాయచోటి పట్టణంలోని భాను హరి రెసిడెన్సి నందు ఆదివారం టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు,(గుట్టబాబు) అధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల ఏకరి సాధికార కమిటీ సభ్యులు,పాల ఏకరి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. సమావేశంలో స్టేట్ డైరెక్టర్ బంగారు నారాయణస్వామి మాట్లాడుతూ మా కులస్తులు విద్యాపరంగా, ఆర్థికపరంగా, ఉద్యోగ పరంగా, చాలా వెనుకబడి ఉన్నారని, అందరూ విద్యా పరంగా, ఆర్థిక పరంగా, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. చిత్తూరు పార్లమెంట్ కన్వీనర్ మల్లూరు దేవి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చదువుకునే ప్రతి ఆడబిడ్డకు ఒక్కొక్కరు 15 వేల రూపాయలు చొప్పున కుటుంబంలో ఎంతమంది ఉన్నా అందరికీ ఆర్థిక సాయం, వ్యవసాయ రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం, నిరుద్యోగ యువతలకు 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు, యువ గళం పేరుతో ప్రతి నిరుద్యోగికి రూ 3000 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందన్నారు. శివప్రసాద్ నాయుడు మాట్లాడుతూ పాల ఏకరి కులస్తులంతా మారుమూల ప్రాంతంలో నివసిస్తూ వ్యవసాయం సాగిస్తూ పశువులను గొర్రెలను మేపుకుంటూ జీవనాధారం గడుపుతున్నారన్నారు. పాల ఏకరిలు అన్ని విధాలా బాగుండాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలిపారు. చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. రాజంపేట పార్లమెంట్ కన్వీనర్ శివప్ప నాయుడు,రాష్ట్ర కో కన్వీనర్ జీవన్ కుమార్ నాయుడు, అన్నమయ్య కడప జిల్లాల,చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షుడు మునిరత్నము నాయుడు,అన్నమయ్య జిల్లా జాతీయ %దీజ% సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షుడు పుల్లగుర రామంజులు,రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రము సుబ్బయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



పూర్తిస్థాయిలో చెరువులను నింపుతాం

విశాలాంధ్ర -లింగాల : నియోజకవర్గంలోని చెరువులన్నిటిని పూర్తిస్థాయిలో కృష్ణజలాలతో నింపుతామని కడప ఎంపీ వై యస్ అవినాష్ రెడ్డి అన్నారు. లింగాలలో ఆదివారం ఎత్తిపోతల ద్వార పాత చేరువు నుండి వనంబావి కొత్త చెరువుకు మోటార్లను ఆన్ చేసి నీటివిడుదలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో నియోజకవర్గంలోని చేరువులను నీటితో నింపాలని ఎత్తిపోతల పథకాలకు 16కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. సీబీఆర్ ప్రాజెక్టు, గండికోట ప్రాజెక్టులలో నీరు పుష్కళంగా ఉందని రైతులు సాగునీటికోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ఓయస్డి అనిల్ కుమార్ రెడ్డి నీటిపారుదలశాఖ అధికారులు,వైసిపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని రేకుల కుంట సచివాలయం-2 పరిధిలో ఉన్న గ్రామ వాలంటీర్లుగా పనిచేసేందుకు ఖాళీ అయిన (బిసి) సి-5, జనరల్ క్యాటగిరి పలుగురాళ్ల పల్లె పంచాయతీలో సచివాలయం-సి17 క్యాటగిరిలొ (ఎస్సీ మహిళ) కావలసినవారు ఆన్‌లైన్‌లో ధర ఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ వెంగమునిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 17వ తేదిన ఇంటర్వ్యూలు, 18వ తేదిన ఎంపిక చేయడం జరుగుతుందని, 19వ తేదిన శిక్షణ నియామక పత్రాన్ని అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్వ్యూ లకు వచ్చే వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. **నేడు సోమిరెడ్డిపల్లెలో జగనన్నా సురక్ష:** నేడు సోమిరెడ్డిపల్లె గ్రామంలో జగనన్నా సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ వెంగమునిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశానికి ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీఓ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరుఅవుతారని తెలిపారు.

తాగునీటి కోసం పైప్‌లైన్ ఏర్పాటు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె టౌన్ పరిధిలో ఉన్న పోలేరమ్మ నగర్‌కు నీటి సమస్య ఉండటంతో ప్రత్యేకంగా పైప్‌లైన్ కోసం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 680మీటర్లు పైప్‌లైన్‌ను ఏర్పాటుచేసినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్‌రావు తెలిపారు. అందులో భాగంగానే పైప్‌లైన్ ప్రత్యేకంగా ఏర్పాటుచేసి పోలేరమ్మ నగర్‌కు పైప్‌లైన్ ఏర్పాటుచేసి వారికి నీళ్లు అందించే విధంగా ప్రత్యేకంగా చొరవ చూపించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో మండల ఎంపీపీ, జడ్పీటీసీ అనుమతితో ఆదివారం పైప్‌లైన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ జోగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి గ్రామాలలో పర్యటించి ప్రజాసమస్యలపై దృష్టి పెట్టాలని ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ఇచ్చిన అనుమతితోనే గ్రామాలలో కొన్ని పనులను శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు.

గడపగడపకు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండలంలోని మన్యం వారిపల్లె గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని మండల సచివాలయాల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డిలు కోరారు. ఉదయం 6గంటలకే ఎమ్మెల్యే కార్య క్రమంలో పాల్గొంటారని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు జయప్రదం చేయాలన్నారు. మాదపూరు గ్రామ పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అందించే 11 రకాల ధృవపత్రాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఫలించిన వైద్య విద్యార్థుల కృషి

విశాలాంధ్ర-కడప : రాష్ట్ర వైద్య విద్యార్థులకు పీజీ కౌన్సెలింగ్ బి కేటగిరీ సీట్లు పంపకంలో జరుగుతున్న నష్టం గురించి వైద్య విద్యార్థుల నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారు. వారి అభ్యర్థనలు విన్న ప్రభుత్వం స్పందించి ఎన్ఎంసి నియమాల ప్రకారం 85% సబ్ కేటగిరీ -1 సీట్లు ,100% కన్వీనర్ కోటా సీట్లు స్థానిక విద్యార్థులకు ఇవ్వాల్సిందిగా తెలిపింది. దీనికి సంబంధించి త్వరలో జీవో విడుదల చేస్తామని రాష్ట్ర వైద్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రకటనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రకారం స్థానిక విద్యార్థులకు న్యాయం జరుగుతుందని విద్యార్థుల నాయకులు డా.సాగర్ కుళ్ళాయి రెడ్డి తెలిపారు.

డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి
కమిషనర్‌కు డీహెచ్‌పీఎస్ వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరం రామరాజు పల్లి 48వ డివిజన్లో పరమేశ్వర హై స్కూల్ వెనుక భాగంలోని చర్చికి వెళ్లే దారిని పరిశీలించడం జరిగింది. చర్చికి వెళ్లే దారి పూర్తిగా మునిగిపోయి డ్రైనేజ్ వర్షపు నీటిలో నిండి ఉన్నది. ఈ పరిస్థితికి కారణం సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మరియు కాలువ అక్రమాలు జరగడం వల్లనే అని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయక త్వం విమర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె.మునయ్య మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి పరమేశ్వరా హై స్కూల్ బ్యాక్ సైడ్ రోడ్డు మరియు ఖాళీ స్థలాలు అన్నీ కూడా కాలువ అక్రమాల వలన మురికి నీటితో నిండి ఉన్నాయి. ఏమాత్రం కొద్దిగా పెద్ద వర్షం పడ్డ పరమేశ్వర హై స్కూల్ మొదటి భాగంలో గణపతి అపార్ట్మెంట్ రోడ్డు పూర్తిగా జలమయం అయ్యే అవకాశం ఉంది, హెూమియోపతి కాలేజ్ రూట్లో వెళ్లే కాలనీల ప్రజలు ఈ రోడ్డు వర్షపు నీటితో మునిగిపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగర కమిషనర్ వెంటనే డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరుచుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. కావున కమిషనర్ వెంటనే ఈ ప్రాంతాన్ని పరిశీలించాలని శాశ్వత పరిష్కారం చూపాలని డీహెచ్‌పీఎస్‌గా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా పడిగే రమణ, ప్రసాద్, దస్తగిరిలో నాయకులు పరిశీలనలో పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో 1994- 1998 బ్యాచ్ బీ.టెక్ (ఈఈఈ) పూర్వ విద్యార్థులు నేడు కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మేము దేశ, విదేశాలలో ఉన్నత రంగాలలో స్థిరపడ్డామని, కళాశాలలో చదివినం దుకుగాను ఎంతో గర్వకారణంగా ఉందని, అదేవిదంగా కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఇంటర్న్షిప్, ఉపాధి అవకాశాలను తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడిస్తూ కళాశాల గురువులకు, యాజమా న్యానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం అప్పటి జ్ఞాపకాలు తీపి గుర్తు చేసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా, ఆత్మీయంగా పలకరింపు చేసుకుని స్మరించుకుంటూ సంతోషంగా గడిపారు. అనంతరం కళాశాల మేనేజిం గ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) దేశ, విదేశాలలో ఉన్నత రంగాలలో స్థిరపడిన విద్యార్థులను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విఎస్ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, ఈఈఈ విభాగాదిపతులు డాక్టర్ ప్రియదర్శిని, అలుమ్ని డీన్ ఆచార్య టి.కిరణ్ కుమార్, కో ఆర్డినేటర్ సలేహా తభుసం, అరుణ, రవిచంద్రన్, తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల షాదీ తోఫాపై హర్షం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం దూదేకు లకు షాదీ తోఫా వర్తింప చేసినం దుకు సిఎం జగన్ మోహన్ రెడ్డికి, డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకు, కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డికి నూర్ బాష్ దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం నూర్‌బాష్ ముస్లిం దూదేకుల సోదరులకు షాదీ తోఫాను వర్తింప చేస్తూ జీవోను విడుదల చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డికి దీనికి సహకరిం చిన డిప్యూటీ సీఎం మైనారిటీ మంత్రి యస్‌బి అంజాద్‌బాషాకు ధన్యవాదము లు తెలిపారు. ఈసందర్భంగా అంజాద్ బాషాకు, కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డికి సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాలతో సన్మానిం చారు. ఈ సందర్భంగా వైస్సా సీపీ నాయకులు, ఆ సంఘం నాయకులు సుంకేసుల బాదుల్లా విలేకర్లతో మాట్లాడుతూ దూదేకుల వారికి జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వంలో సంపూర్ణంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని అనేకమందికి రాజకీయ పదవులు కల్పించారని గుర్తు చేశారు. పశుగణ అభివృద్ధి డైరెక్టర్‌ను దూదేకులైన కడప నగర నివాసికి కేటాయించింది వాస్తవం కాదా? అని టీడీపీ నాయకులను ప్రశ్నించారు. మాకు అన్ని రకాల మైనారిటీ మంత్రి అంజాద్ బాషా సహకరిస్తున్నా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడాల పెద్దన్న, సంఘం సీనియర్ నాయకులు ఖాదరయ్య, వైఎస్సార్ సీపీ సాంకేతిక విభాగం నగర అధ్యక్షులు సాయి హుస్సేన్, జిల్లా కోశాధికారి సిద్దయ్య, సంఘం నాయకులు సుభాన్,రెడ్డెయ్య,కమాల్ పాల్గొన్నారు.

ఉపయోగం లేని మినీ లార్ వాటర్ షెడ్

విశాలాంధ్ర - కమలాపురం : నగర ప్రజలకు త్రాగునీరు శుద్ధి చేసే ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ద్వారా నగర ప్రజలకు త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో స్థానిక గిడ్డంగి వీధి సమీపంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో 2019-2020 సంవత్సరానికి సంబంధించి అంచనా వివరాలు రూ.4.50 లక్షలు నిధులతో వాటర్ ప్లాంట్ షెడ్ నిర్మాణం నిర్మించడం జరిగింది కానీ వాటర్ ప్లాంట్ షెడ్ లో త్రాగునీరు శుద్ధి చేసే యంత్రాలు ఏర్పాటు చేయాలని స్థానికులు పేర్కొన్నారు. షెడ్ నిర్మాణం మూడు సంవత్సరాలు పూర్తయిన ప్పటికీ శుద్ధి చేసిన నీటిని నగర ప్రజలకు అందించడంలో నగర పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు తెలిపారు. రూ.4.50 లక్షల ప్రజాధనాన్ని ఏమైనట్లు అంటూ నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులు ఆర్‌ఓ తాగునీరు మిల్లర్ వాటర్ ప్లాంట్ షెడ్ మరమతులు చేయించి త్రాగునీరును నగర ప్రజలకు అందించాలని వారు కోరుతున్నారు. నగరంలోని అడుగడుగున శుద్ధి చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ షెడ్ ఎన్నో ఉన్నాయని వారు నీటిని విక్రయించుతున్న ప్లాంట్లు ఉన్నప్పటికీ ఇస్తా సారంగా త్రాగునీరు విక్రయిస్తున్న ధరలను అధిగమిస్తున్నాయని నగర ప్రజలు వాపోతున్నారు మరోపక్క ప్రభుత్వం సంబంధించి త్రాగునీరు పైపులైన్ ద్వారా ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లు ప్రభుత్వ తాగునీరు పైప్ లైన్ ద్వారా కలెక్షన్లు ఏర్పాటు చేసుకొని ప్రజలకు అధిక ధరకు నీరుని విక్రయి స్తున్నారని ఆ నగర ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధం అధికారులు తనిఖీలు చేస్తే బాగుంటుంది కదా అని ప్రజలు పేర్కొన్నారు.

ఏపీఎన్ఆర్టీఎస్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వై.యస్.ఆర్. జిల్లా కమలాపురంకు చెందిన షేక్ మౌలాలి కుటుంబ సభ్యుల ఉజ్వల భవిష్యత్తు కొరకు 4ఏళ్ల క్రితం ఒక కంపెనీలో పని చేసేందుకు కువైట్ వచ్చినారు. కంపెనీలో పని ఎక్కువగా ఉండటం జీతాలు సరిగ్గా ఇవ్వక పోవడంతో మౌలాలి కంపెనీ వదిలేసి బయట పని చేసుకుంటూ వచ్చారు. కంపెనీ వారు పారిపోయినాడు అని కేస్ పెట్టి అకామా (రెసిడెన్సీ) రిన్యువల్ చేయలేదు. ఒక నెల క్రితం షుగర్ బిపి ఎక్కువై అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం మౌలాలి బంధువులు కమలాపురం శాసనసభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డికి తెలిపి మౌలాలిని ఇండియా పిలిపించాలని విజ్ఞప్తి చేశారు. రవీంద్రనాథ్ రెడ్డి కువైట్ ఏపీఎన్ఆర్టీఎస్ రీజినల్ కో ఆర్డినేటర్ మరియు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డికి టెలిఫోన్ చేసి తెలపగా వెంటనే స్పందించి ఆసుపత్రికి పోయి మౌలాలి ఆరోగ్యం గురించి ఆసుపత్రి డాక్టర్‌తో మాట్లాడి డిశ్చార్జ్ అయిన వెంటనే భారత రాయబార కార్యాలయం అధికారులతో మాట్లాడి అవుట్ పాస్ పోర్ట్ తయారు చేపించి టికెట్ కొరకు డబ్బులు తక్కువగా ఉందంటే కమిటీ సభ్యుల సహకారంతో టికెట్ కొరకు 20 వేలు ఆర్థిక సహాయం చేయడమె కాక 20 రోజుల వరకు ఉండేందుకు వసతి, భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా పి.రవీంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ కువైట్ ఏపీఎన్ఆర్టీఎస్ చేస్తున్న సేవలు అభినందనీయం కష్టాలలో ఉన్న ప్రవాసాంధ్రుల సమస్యలను పరిస్కరిస్తున్న కువైట్ వైకాపా మరియు ఏపీఎన్ఆర్టీఎస్ సభ్యులకు రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ముమ్మడి బాలిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మార్గదర్శకత్వంలో ఏపీఎన్ఆర్టీఎస్ చైర్మన్ మేడపాటి అధ్యక్షతన అనునిత్యం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కార మార్గంలో ఏపీఎన్ఆర్టీఎస్ ప్రయత్నిస్తుందని తెలుపుతూ బాధితుడు మౌలాలికి ఉండేందుకు వసతి భోజన సదుపాయం కల్పించిన జగన్ సైన్యం అధ్యక్షులు మహబూబ్ బాషాకి టికెట్ కొరకు తమవంతు సహకారం అందించిన వైకాపా కువైట్ సభ్యులను అభినందించారు. బాధితుడు మౌలాలి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న నన్ను స్వస్థలానికి వచ్చెందుకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఏపీఎన్ఆర్టీఎస్ ద్వారా ప్రవాసాంధ్రుల సమస్యలు పరిష్కరిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డికి, ఏపీఎన్ఆర్టీఎస్ చైర్మన్ మేడపాటి వెంకట్‌కి, సీఈఓ పి. హేమలత రాణికి, డైరెక్టర్ ఇలియాస్‌కి కువైట్ వైకాపా కన్వీనర్ బాలిరెడ్డికి, రీజినల్ కో ఆర్డినేటర్ నాయని మహేష్ రెడ్డికి, కువైట్ సభ్యులకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

వివాహిత అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని మన్యంవారిపల్లె ఎస్సీ కాలనీకి చెందిన ఇరకతోటి శ్రీదేవి (33) అను వివాహిత అనుమానాస్పద స్థితిలో గత రెండు రోజుల క్రితం మృతి చెందడంతో తెలంగాణ రాష్ట్రం వలపర్తి జిల్లా పెద్దమారూరు గ్రామా నికి చెందిన మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అట్లూరు ఎస్ఐ కేసీ రాజు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం బంధువులకు అప్పగించినట్లు పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తును చేపడుతామన్నారు.

ఎర్రగుంట్లకు మంత్రుల రాక

-పూర్తి అయిన భవనాల నిర్మాణం పనులు
-దివంగత వైఎస్ఆర్ విగ్రహ ఆవిష్కరణ
-ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో రూ. కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన భవన నిర్మాణాల పనులు పూర్తి కావడంతో వాటిని మంత్రుల చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారు. కడప రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో రూ.1.70కోట్లతో పురపాలిక కార్యాలయం, రూ.80లక్షల వ్యయం తో అర్బన్ హెల్త్ సెంటర్ భవనాలను నిర్మించిన సంగతి తెలిసిం దే. అలాగే ఇక్కడ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి విగ్రహాన్ని సైతం ఆవిష్కరించేందుకు వీలుగా ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆదిమూలపు సురేష్, రోజా, అంజద్‌బాషాతో పాటు కడప, రాజంపేట పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు సురేష్ బాబు, జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారిని ఆహ్వానించినట్లు సమాచారం. ఈ నెల చివరిలో కార్యక్రమం జరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, ఏఈ సురేష్, ఆర్‌ఓ గంగిరెడ్డి, కాంట్రాక్టర్ రామచంద్రారెడ్డితో కలిసి భవనాలను పరిశీలించడం తో పాటు ప్రారంభోత్సవానికి వీలుగా కొనసాగుతున్న భూమి చదును పనులను తిలకించారు.

30న జరిగే ఐక్య కార్యచరణ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈ పార్లమెంటు సమావేశాలలో ప్రత్యేక హెూదా పై ప్రధాని మోడీ ఏపీ పట్ల ఏపీ ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేక హెూదా, విభజన హామీల పట్ల చర్చ పెట్టి ఏపీ రాష్ట్రానికి న్యాయం చేయాలని రాయలసీమ జేఏసీ చైర్మన్ డి.రెడ్డి బాబు డిమాండ్ చేశారు. ఆదివారం ఈ సందర్భంగా వైయస్సార్ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హెూదా విభజన చట్టం హామీలు ఈ పార్లమెంటు సమావేశాలలో ఇవ్వాలని లేని పక్షంలో అధికార పక్షం ప్రతిపక్షం రాష్ట్ర భవిష్యత్తు కోసం ఊపు మలుపు కోసం తక్షణమే రాజీనామా చేయాలని జై ఆంధ్ర జెఎసి పిలుపునిచ్చిం దన్నారు. మన రాష్ట్రం ప్రత్యేక హెూదా వచ్చేవరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కుల సంఘాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, అందుకోసం ఈనెల 30వ తేదీన అన్ని పార్టీలు అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు అందరూ కలిసి ఐక్య కార్యచరణ కడపలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద జరుగునని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలకృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్, డాక్టర్ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు ప్రసాద, కడప జై ఆంధ్ర జెఎసి చైర్మన్ ఓర్సు వీరభాస్కర్ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లాంఛనంగా డెమో ఫిల్మ్ "ఉల్ఫ్" పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరం లోని ఏడు రోడ్ల వద్ద ఉన్న మిస్టర్ వీ ఇనిస్టిట్యూట్ లో ఆది వారం అఫ్జల్ భాయ్ దర్శకత్వంలో ద బీచ్ హౌస్ ఫేం పవన్ హీరోగా నటించిన డెమో ఫిల్మ్ "ఉల్ఫ్" పోస్టర్ ఆవిష్కరణ జరిగింది ప్రముఖ నటుడు షా ఫిల్మ్ సంస్థ వ్యవస్థాపకులు పెద్ద పులి భరత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నేషనల్ ప్లేయర్ రిఫ్లై షూటర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జాకీర్ హుస్సేన్, ట్రావెల్స్ అధినేత నాగరాజులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ జిల్లా కు చెందిన ఎంతో మంది గొప్ప కళాకారులు, సాహితీ వేత్తలు ఉన్నారని చెప్పారు కృషి పట్టుదలతో యువతీ యువకులు ఆయా రంగాల్లో రాణించ వచ్చన్నారు. ఎంతో మంది ప్రతిభ గల వ్యక్తులు సరైన ప్రోత్సాహం లేక వెనుక బడి ఉన్నారని చెప్పారు ఇలాంటి వారికి తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు అనంతరం డైరెక్టర్ అఫ్జల్ భాయ్ మాట్లాడుతూ సమాజంలో మేక వన్నె పులులు ఉన్నారని అలాంటి వ్యక్తుల కథాంశంతో ఈ ఉల్ఫ్ షార్ట్ ఫిల్మ్ తీస్తున్నామని తెలిపారు హీరో పవన్ మాట్లాడు తూ మనిషికి నైతిక విలువలు ఎంతో అవసరమని అన్నారు. దర్శకుని ఆలోచన మేరకు ఎంతో చక్కగా చిత్రీకరణ జరుగుతోందని చెప్పారు దీనికి పాటలు రాము, డిఓపి ఎడిటింగ్ సరోజ, శైలజా నిర్వహించారు. ఇందులో స్థానిక కళాకారులు తాళ్ళపల్లె ప్రసాద్, జార్జి, వివి వర్మ, ఇస్మాయిల్, సుబ్బు,హరి, సురేంద్ర, సమీర్,శివ, నాగముని పాల్గొన్నారు.

ఘనంగా చర్చి పునర్నిర్మాణం

విశాలాంధ్ర - కమలాపురం : మండలంలో ఎర్రగుడిపాడు గ్రామంలో ఆర్.సి.ఎం.చర్చిని పునర్మాణం చేపట్టడం గ్రామస్తుల కృషి ఎంతో అభినందనీయమని రాయలసీమ ఆర్సిఎం బిషప్ డాక్టర్. గాలి బాలి అన్నారు. ఘనంగా చర్చి పునర్నిర్మాణం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఉప ఎంపీపీ చెన్నకేశవ రెడ్డి ఆర్సిఎం బిషప్ డాక్టర్. గాలి బాలి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రగుడిపాడు గ్రామంలో రూ7.50 లక్షలతో పునర్నిర్మాణం చేసిన ఆర్.సి.యం చర్చి ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ గాలి బాలిని, మండల వైస్ ప్రెసిడెంట్ చెన్నకేశవరెడ్డిని చర్చి సభ్యులు ఆహ్వానించారు.ఇందులో భాగంగా గ్రామంలోని శివాలయం వీధి నుండి ఆర్.సి.యం చర్చి వరకు ముఖ్య అతిథులను మేళతాళాలతో బాణసంచా పేల్చుతూ ఊరేగింపును నిర్వహించారు. అనంతరం బిషప్ గాలి బాలి పునర్నిర్మాణం చేసిన ఆర్.సి.యం చర్చిని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్ మాట్లాడుతూ మనసు ప్రశాంతతకు ఆలయాల్లో దేవుని ప్రార్థించాలన్నారు. ప్రతి ఒక్కరూ దేవుని ఆరాధించడం ప్రార్థించడం వలన జీవితాలకు మంచి మార్గం చూపుతుందన్నారు. మండల వైస్ ప్రెసిడెంట్ చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఎర్రగుడి పాడు గ్రామంలో ఆర్.సి.యం చర్చి పునర్నిర్మాణం చేసుకోవడం హర్షణీయమన్నారు. మానవ జీవితాన్ని నడిపించేది ఆ దేవుడి దీవెనలన్నారు. ప్రతి ఒక్కరూ చర్చిలలో ప్రార్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ మరియన్న, చర్చిపెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.అనంతరం చర్చి సభ్యులకు ప్రేమవిందును ఏర్పాటు చేశారు.

సైకోను సాగనంపాలి

-ప్రజల భవిష్యత్‌కు టీడీపీయే గ్యారెంటీ
-"మహిళాశక్తి" పథకం ద్వారా నెలకు రూ.1500లు
-నియోజకవర్గంలో ఉత్సాహంగా బస్సు యాత్ర

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అభివృద్ధిని తుంగలో తొక్కారు, దోపిడీనే అజెండాగా మార్చుకున్నారు, కక్షపూరిత రాజకీయాలకు కేరాఫ్‌గా మారిన వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి, ఇందుకు ప్రజలు సహకారం అందించాలని తెలుగుదేశం పార్టీ నేతలు కోరారు. టీడీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భవిష్యత్‌కు గ్యారెంటీ బస్సు యాత్ర ఆదివారం జమ్మలమడుగు నియోజకవర్గంలో ఆ పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సారధ్యంలో మైలవరం, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మండలాల్లోని పలు ప్రాంతాల్లో ఉత్సాహంగా కొనసాగింది. ఆయా ప్రాంతాల్లోని ఆలయాల్లో నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేతల ప్రసంగాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. గత ప్రభుత్వ హయాంలోని నిత్యావసర వస్తువుల ధరలకు ప్రస్తుతం మార్కెట్‌లోని ధరలకు ఉన్న వ్యత్యాసంపై నేరుగా ప్రజలకు ప్రశ్నలు సంధిస్తూ జవాబులు రాబట్టారు. పెరిగిన పెట్రోల్, డీజల్, వంటగ్యాస్ ధరలను వివరిస్తూ కరెంటు, బస్సుఛార్జీలను పెంచి దోచుకుంటున్న వైనంపై ప్రజలకు తెలియజేశారు. జరుగబోవు ఎన్నికల్లో టీడీపీని గెలిపించడం ద్వారా చేకూరు ప్రయోజనాలను కూడా ప్రజలలో అవగాహన కల్పించారు. రాష్ట్రాన్ని పాలించే సైకోను సాగనంపాలని పిలుపునిచ్చారు. 2019కి ముందు ఉన్న పరిస్థితులు నేటి స్థితిగతులపై ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. మూడు ముక్కల రాష్ట్ర రాజధానుల్లో మూడు ఇటుకలు కూడా పేర్చలేని అసమర్థుడు సీఎం జగన్ అని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రం నుంచి వైసీపీ పారిపోవడం తథ్యమని ప్రజలు సంతోషంగా ఉండాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు. సూపర్‌సిక్స్ పేరుతో చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో వైసీపీ నేతలకు నిద్ర పట్టడం లేదన్నారు.

భారీ బైక్ ర్యాలీ: బస్సుయాత్రలో భూపేష్‌తో పాటు పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.లింగారెడ్డి, మైదుకూరు, పులివెందుల నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జిలు పుట్టా సుధాకర్‌యాదవ్, బీటెక్ రవి, ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, పార్టీ రాష్ట్ర పరిశీలకులు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, సీనియర్ నాయకులు ఆలంఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి, ముక్తియార్, వికాస్ హరి, బద్వేలు ఇన్‌చార్జి రితేష్‌రెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో బస్సు యాత్రకు బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలు,పూలమాలలతో తెలుగు తమ్ముళ్లు ఘనస్వాగతం పలికారు. వందలాది మంది కార్యకర్తలు పార్టీ పతాకాలు చేతపట్టి యాత్రకు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. పలువురు మహిళలు హారతులు పట్టి తిలకం దిద్దారు. ఈ సందర్భంగా భూపేష్ కార్యకర్తలతో కలిసి కొద్దిసేపు సైకిల్ తొక్కారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి: భవిష్యత్‌కు గ్యారెంటీ బస్సు యాత్ర ఎర్రగుంట్ల నుంచి పోట్లదుర్తి, పివెంకటాపురం, మాలేపాడు మీదుగా పాత కలమల్ల వరకు సాగింది. ఇక్కడ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.అంతకుముందు యాత్ర పోట్లదుర్తికి చేరుకోగానే ఘనస్వాగతం లభించింది. ఇక్కడి ఎన్టీఆర్ కాలనీలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోపార్టీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు సారధ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడం విశేషం. మండల పార్టీ పర్యవేక్షకులు జయరామిరెడ్డి, బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అన్నమయ్య జిల్లా



వరుణుని కోసం... భైరేగునికి బోనాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండలంలోని దేవగుడిపల్లి గ్రామపంచాయతీలోని కురవపల్లి నందు వరుని కోసం భైరేగునికి బోనాల కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు ఎన్నో దశాబ్దాలుగా వర్షాలు సకాలంలో కురవని పక్షంలో ఈ గ్రామంలో ఆనవాయితీగా బోనాల కార్యక్రమం నిర్వహిస్తారు కురువపల్లి నందు గ్రామస్తులం దరూ కలిసి శనివారం రాత్రి చింతాలమాలి దేవరింటి నందు పూజలు అనంతరం ఆదివారం ఉదయం నుంచి పెళ్లికాని యువకులు మంగళ స్నానాలు ఆచరించి మల్లూరు అమ్మ చలకోలమ్మకు మరియు భైరేగునికి ప్రసాదాలను నైవేద్యాలను తయారు చేసుకుని గ్రామంలోని యువకులు గ్రామ పెద్దలతో కలిసి సాంప్రదాయకంగా మంగళ వాయిద్యాలు బాణ సంచాలతో బయలుదేరి మల్లురమ్మ చలగోలమ్మకు పూజలు అనంతరం కొండ మూల దగ్గర ఉన్న భైరేగుని కొండకు వెళ్లి అక్కడ ఉన్న భైరేగిని గుడిలో పూజలు నిర్వహించి జంతుబలులను నిర్వహించారు ఇలా ప్రతి ఏటా వర్షాలు పడనా కారణంతో ఇలా వర్షాలు సమృద్ధిగా పడి మంచి దిగుబడులు వస్తాయని ఇక్కడి ప్రజల ప్రగాఢ విశ్వాసం ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు

కంటి వైద్యశిభిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పీలేరు: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరానికి విశేషా స్పందన లభించిందని లైన్స్ క్లబ్ ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ కే. సదాశివరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు లయన్స్ క్లబ్ ఆఫ్ పీలేరులో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి దాదాపుగా వందమంది రోగులు కంటి పరీక్ష లు చేయించుకోవడం జరిగినదని తెలిపారు. ఈ శిభిరంలో 35 మంది కంటి రోగులకు కంటి ఆపరేషన్ లకి ఎంపిక చేసి తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ ఆసుపత్రి కి పంపించడం జరిగిందని లైన్స్ క్లబ్ ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ కే సదాశివరెడ్డి తెలియజేశారు. అలాగే వివిధ కంటి జబ్బులకు సంబంధించి పరీక్షలు చేసి వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు డిస్టిక్ మాజీ గవర్నర్ డాక్టర్ ప్రసాద్ మహేష్ గుప్తా ఈశ్వర్ రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

మహసభ విజయవంతానికి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా రాయ చోటిలో జూలై 27 నుండి 30వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగే ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర 3 మహాసభ ను విజయవంతం చేయాలని ఆదివారం ఓబులవారిపల్లి మండలంలోని మంగం పేటలో సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ ఆధ్వర్యం లో విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర మూడవ మహాసభ విజయవంతానికి ఆర్థిక సహాయం అందించి సహకరించాలని కోరారు. అనేక గ్రామాలలో గిరిజనులు సమస్యలతో సతమతమవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజనుల పేరుతో అభివృద్ధి పథకాలను అగ్రవర్ణాల వారు అనుభవిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికీ అనేక గ్రామా ల్లో త్రాగునీరు, కరెంటు, విద్య వైద్యం రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కోడూరు సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి వి.నరసమ్మ సిపిఐ సభ్యులు జ్యోతి రఘురామయ్య, జె.వెంకటరామరాజు, ఎ.తిరుమలయ్య తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

నల్లగంగమ్మ తల్లికి బోనాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దేవర రాయి నల్ల గంగమ్మ తల్లికి ఆదివారం భక్తులు బోనాలు సమర్పించి తమ మొ క్కుబడులు తీర్చుకున్నారు . వేకువ జామునుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హిం చారు .అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తుల కు దర్శ నమిచ్చారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించారు.

వాల్మీపురంలో గంగాభవాని జాతర

విశాలాంధ్ర-వాల్మీకిపురం : వాల్మీకిపురం గ్రామదేవత శ్రీ నల్లవీర గంగాభవాని అమ్మవారి జాతర మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషే కం, అర్చన విశేష అలంకరణలతో పూజలు నిర్వహించారు. పోతురాజు విగ్రహానికి పూజలు నిర్వహించి, జాతర చాటింపు వేశారు. గంగాజలాలతో మహిళలు ప్రదర్శనగా పురవీధుల్లో తిరిగి స్థానిక బజారువీధి, నాయక్ వీధి ప్రాంతాల్లోని గంగరాళ్లకు జలాభిషేకం నిర్వహించి పూజలు చేసి మొక్కులు తీర్చుకు న్నారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రమణారెడ్డి, కమిటీ చైర్మన్ రాంకుమార్రెడ్డి, సభ్యులు కేశవరెడ్డి, బలరాం, విజయవర్మ, రవి, మహేష్, శివ, పూజారి జనార్ధన్, పాల్గొన్నారు.

ఉత్తమ విలువలతో కూడిన విద్యను అందించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపాస్) అన్నమయ్య జిల్లా అభ్యాస వర్గ రాయచోటిలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాపేటలో జిల్లా అధ్యక్షుడు కే రమణా రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం సమాజంలో ఉత్తమ విలువలతో కూడిన విద్యను అందించేందుకు దోహదపడే ఉపాధ్యాయులను దేశభక్తి పరులుగా తీర్చి దిద్దేందుకు పని చేస్తూ ఉంటుంది అని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రామాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అఖిల భారత స్థాయిలో ఏబిఆర్ఎస్ ఎం కు అనుబంధంగా జాతీయస్థాయిలో పనిచేస్తూ ఉన్న ఏకైక అతిపెద్ద సంఘంగా ఉంది అని తెలిపారు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మంద నరసింహులు మాట్లాడుతూ ప్రస్తుతం పదోన్నతులు బదిలీల ద్వారా వచ్చిన ఉపాధ్యాయు లకు క్యాడర్ స్ట్రెంత్ అప్డేట్ చేసి త్వరగా జీతాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు .అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి మధుమతి మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర అమోఘమైనదని అభినందనీయమని కావున సమాజ అభ్యున్నత కోసం పాటుపడే వారిలో మహిళల యొక్క పాత్ర పెరగాలని వారు కోరారు. తిరుపతి విభాగ ప్రముఖ శ్రీ రెడ్డప్ప మాట్లాడుతూ సమాజంలో విలువలు నానాటికి అడుగంటి పోతున్నాయని వాటిని పెంపొందించవలసిన కోసం ఉపాధ్యాయుల కృషి చేయవలసిన అవసరం ఉందని పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల మాటే వింటారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి డి రామేశ్వర్, జిల్లా సహాయ అధ్యక్షులు రామాంజనేయరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కే నరసింహులు ,జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు ఆపస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురు వందన కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలందించినటువంటి పలువురు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగినది వారి పేర్లు ఈ క్రింది విధంగా ఉన్నవి శ్రీ పనింద్ర రాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డైట్ నందు పనిచేస్తున్నారు, రామాంజనేయరెడ్డి ,ఎంపీపీ ఎస్ మాసాపేట ,రాము నాయుడు ఎంపీపీ ఎస్ ,ఎర్రగుంట్ల ,సంబేపల్లి మండలం ,నాగేశ్వర్ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడవి కం పల్లె ,సంబేపల్లి మండలం ,శ్రీమతి కవిత ,ఎంపీ యుపిఎస్ వెలుగల్లు. తదితరులు పాల్గొన్నారు.

దురాక్రమణలో నేషనల్ హైవే

విశాలాంధ్ర-పీలేరు: కలికిరి-మదనపల్లె నేషనల్ హైవే లో దురాక్రమంనికి గురవు తుంది సంబంధిత అధికారులు పట్టించు కోకపోవడంతో పలు విమర్శలకు దారితీస్తోంది. వివరాల్లోకి వెళి తే..... పీలేరు నియోజకవర్గంలోని కలికిరిలో కలికిరి-మదనపల్లి జాతీ య రహదారి అయినా జేఎన్టీయూ కళాశాల సమీపంలో నేషనల్ హైవే లోని రోడ్డు దురాక్రమనకు గురవుతుంది. ఈ ప్రాంతంలో నేషనల్ హైవే అధికారులను కూడా లెక్కచేయకుండా కొంతమంది స్వార్థపరులు దుకాణ సముదాయాలను ఏర్పాటు చేసుకొని కార్యకలాపా లను కొనసాగించుకుంటున్నారు.దీంతో అనునిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకల మధ్య ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇదివరకే ఇదే ప్రాంతంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాద ఘటనలు జరిగి మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా నేషనల్ హైవే సంబంధిత అధికారులు తాము నిర్వహించిన సర్వే ప్రకారం దురాక్రమాలకు గురవుతున్న తమ రోడ్డు ప్రాంతాన్ని ఉన్న దుకాణ సముదాయలను తొలగించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని కలికిరి ప్రజలతో పాటు వాహనాదారులు కోరుతున్నారు.

శరవేగంగా రెడ్డివారిపల్లి బ్రిడ్జి పనులు



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కోడూరు నుండి ఎమ్మెల్యే స్వగ్రామం రెడ్డివారిపల్లి కి వెళ్లే ప్రధాన రహదారిలోని గుంజన ఏటిపై బ్రిడ్జి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆర్అండ్‌బి డిఇ బి.జయప్రకాష్, జెఇ నరేంధర్ ఇద్దరు బ్రిడ్జి పనుల దగ్గర నిలబడి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సిమెంట్, ఇసుక, కంకర వేసి పనులు చేయిస్తున్నారు. రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో క్లాస్ 1 కాంట్రాక్టర్ పాములపాటి ప్రసాద్ నాయుడు బ్రిడ్జి పనులు శరవేగం గా చేయిస్తున్నారు. వర్షాలు రాక మునుపే బ్రిడ్జి పనులు పూర్తి చేయడానికి యుద్ధప్రాతి పదికన పనులు జరుగుతున్నాయి. భవిష్య త్తులో బ్రిడ్జి చెక్కుచెదరకుండా బ్రిటిష్ పాలకుల ప్లాన్ ను ఆదర్శంగా తీసుకొని బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి. వాయిదా పడకుండా బ్రిడ్జి పనులు కంటిన్యూ గా జరుగు తున్నాయి. బ్రిడ్జి పనులు పూర్తి అయితే రాకపోకలకు సులభంగా ఉంటుంది. ప్రస్తుతం రాక పోకలకు ఇబ్బంది లేకుండా ప్రసాద్ నాయుడు అప్రోచ్ రోడ్డు సౌకర్యం కల్పించారు.

ఎల్లమ్మ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర - వీరబల్లి : మండలం లోని వంగిమల్ల కస్బా లో ఇటీవల కొత్తగా నిర్మించిన ఎల్లమ్మ దేవతను ఆదివారం రాజెంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, ఉబయ జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. గత వారం రోజులుగా అమ్మవారి జాతర ఎంతో ఘనంగా, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా లు స్థానిక నాయకులు, గ్రామ పెద్దల అధ్వర్యంలో జరిగాయి. ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజల తో పాటు బోనాలు పట్టి ముగ జంతువులను బలి ఇచ్చారు. ఈ కార్యమానికి ప్రత్యేకంగా ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ హాజరై అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక నాయకులు వీరికి సలువాలు కప్పి పూలదండలతో సన్మానించడం జరిగింది. అనంతరం స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథ్ రెడ్డి, జెడ్పీటీసీ శివరామ, సర్పంచ్ నాగిరెడ్డి, రాజంపేట నియోజకవర్గం వైసీపీ నాయకుడు గాలివీటి. మదన్ రెడ్డి, మండల వైసీపీ సీనియర్ నాయకుడు వీర నాగిరెడ్డి, వీరబల్లి సొసైటీ అధ్యక్షుడు కల్లూరి. రామ్మోహన్ రెడ్డి, పెద్దివీడు సొసైటీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, వైసీపీ నాయకులు మధుసూదన రెడ్డి, జయచంద్ర రెడ్డి, మండల సీనియర్ నాయకుడు తటి గుట్ల. శ్రీధర్ రెడ్డి, కులయ్ రెడ్డి, బాబురెడ్డి , వి.అర్.డి.యస్ సురేంద్ర రెడ్డి, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: ఫస్ట్ ఏపి ఇన్విటేషనల్ ఒకినావా గుజిరొయో ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు మదనపల్లె టిటిడి కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. యూత్ కంటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్. సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ.ఆర్. సురేష్ మాట్లాడుతూ ఒకినావా గుజరొయో వ్యవస్థాపకులు మహా గురు సోక్సార్ కె.అనంతన్ (మలేషియా) మదనపల్లె కేంద్రంగా మొదటి సారి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కరాటే విద్యార్థులు, మాస్టర్లు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డియస్పీ కేశప్ప, సిఐలు మహబూబ్ బాషా, మురళీకృష్ణ, ఎస్ఐ హరిహర ప్రసాద్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: మదనపల్లి డిఎస్పీ కార్యాలయంలో సబ్ డివిజన్ స్థాయిలోని అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పలు సూచనలు తెలియజేశారు. 2019 సంవత్సరం నుండి 13 ఎన్ డి పి ఎస్ కేసులలో 44 మంది ముద్దాయిలను గుర్తించి అరెస్టు చేశామని ఎస్పీ ఆదేశాల మేరకు వారిపై ప్రత్యేక నిఘా ఉంచి షీట్స్ ఓపెన్ చేయడం జరిగిందని డీఎస్పీ తెలియజేశారు.గంజాయి అమ్మకం దారుల గురించి ప్రత్యేక నిఘా ఉంచి. మదనపల్లి పట్టణంలోని వన్ టౌన్ టూ టౌన్ తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలలో గంజాయి విక్రయం దారుల గురించి ప్రత్యేక నిఘా ఉంచామని వారిపై ఇప్పటివరకు కేసులు నమోదు చేసి రౌడీషీట్స్ ఓపెన్ చేయడం జరిగిందని.ఫోక్సో కేసులకు సంబంధించి బాధితుల ఫిర్యాదు మేరకు సాంకేతికపరమైనటువంటి ఆధారాలు కూడా సేకరించి నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చేస్తున్నామని.హత్య కేసులకు సంబంధించి కూడా నేరస్తులను వెంటనే గుర్తించి అరెస్టు చేస్తున్నామని అక్రమ నాటుసార , కర్ణాటక అక్రమ మద్యం విక్రయదారులను గుర్తించి వారిని అరెస్టు చేశామని చట్టాన్ని అతిక్రమించి అక్రమ మద్యం వినియోగదారులపై షీట్స్ కూడా ఓపెన్ చేయడం జరిగిందని వివరించారు.మిస్సింగ్ కేసులకు సంబంధించి దర్యాప్తు వేగవంతం చేయాలని ఆయన సూచించారు.గౌరవ ఎస్పీ యొక్క ఆదేశాల మేరకు కోర్టు అధికారులతో సంప్రదించి పెండింగ్ నాన్ బెయిల్ బుల్ వారెంట్లను కూడా అమల్బున్నామని మిగిలిన వారెంట్లను కూడా త్వరితగతిన అమలు పరచాలని సబ్ డివిజన్ పరిధిలోని వారెంట్లను కూడా త్వరితగతిన అమలు పరచాలని సబ్ డివిజన్ పరిధిలోని కోర్టు సిబ్బందికి ఆయన సూచనలు తెలియజేశారు.ఎర్రచందనం అక్రమ రవాణా కేసులకు సంబంధించి ఆ ముద్దాయిలపై సస్పెక్ట్ సీట్స్ ఓపెన్ చేయడం జరిగిందని సిడిఆర్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నేరస్తులను గుర్తించి వెంటనే అరెస్టులు చేసి రిమాండ్ కుపంపుతున్నామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ మురలీకృష్ణ ,వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ యన్ మహబూబ్ బాషా, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివాంజ నేయులు సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు ఏఎస్సైలు కోర్టు సిబ్బంది రైటర్లు పాల్గొన్నారు.

పీలేరు అభివృద్ధికి పూర్తి సహకారం: మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు అభివృద్ధికి తన పూర్తి సహకా రం అందిస్తా నని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అన్నారు ఆదివారం పీలేరు పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న ఎంఎం ఫంక్షన్ హాల్ వద్ద ఓ ప్రైవేటు కార్యక్రమాలలో పాల్గొన్న ఆయనకు పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా కలిశారు పీలేరు పంచా యతీ పరిధిలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సర్పంచ్ క్షుణ్ణం గా వివరించారు అలాగే ప్రతి ఇంటి ఇంటింటా చేపట్టిన మొక్కల పెంపకానికి మరో 5 మొక్కలు అదనంగా మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు స్పందించిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ పీలేరు అభివృద్ధితో పాటు స్వచ్ఛ పీలేర్ పంచా యతీ అభివృద్ధి పచ్చనిచ్చుట్లతో హరిత విప్ల వం తేవాలన్న సంకల్పం పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా కు తమ దృష్టికి తీసుకొని వచ్చినట్లు తక్షణమే పీలేరు పంచాయతీ అభివృద్ధి కొరకు ప్రణాళిక సిద్ధం చేయాల ని కూడా ఆదేశించామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.

టీడీపీ గెలుపునకు కృషి చేయాలి : నల్లారి

విశాలాంధ్ర పీలేరు :పీలేరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జనం మెచ్చిన నేత ప్రజా సేవకుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు మండలంలోని రేగల్లులో ఆదివారం ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పీలేరు మండలం టిడిపి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరవ్వాలని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని కోరారు. స్పందించిన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రేగల్లు ప్రాంతాన్ని చేరుకొని ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. కిషోర్ కుమార్ రెడ్డి రాక సందర్భంగా రేగల్లు ప్రాంతంలోని ఇతర నాయకులు కూడా ఆయనను కలిసి కలిశారు కిషోర్ కుమార్ రెడ్డి అందరిని పలకరిస్తూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన నూతన మేనిఫెస్టోలో ప్రజలకు వివరించి అవగాహన కల్పించి ప్రజలను చైతన్యపరిచి తెలుగుదేశం పార్టీని ఆదరించేటట్టు చేసి తమను పీలేరు నియోజకవర్గ శాసనసభ్యు లుగా గెలుపు గెలిపించేందుకు కృషి చేయాలని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రతి ఒక్కరిని కోరారు. టిడిపి నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తో పాటు టిడిపి క్రియసీలక సభ్యులు కోటపల్లి బాబు రెడ్డి నాయకులు పురం రామ్మూర్తి స్పోర్ట్స్ మల్లీ లడ్డు జాఫర్ వసంతాల రాజా చౌక తల్లి రెడ్డప్ప రెడ్డి వరంపాటి రెడ్డప్ప రెడ్డి బుజ్జి లతోపాటు కలికిరి సర్పంచ్ ప్రతాప్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు నల్లారి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హజ్ యాత్రతో మోక్ష మార్గం

విశాలాంధ్ర-గాలివీడు: ముస్లిం మైనార్టీలు పవిత్రమైన హజ్ యాత్ర వెళ్ల డం ద్వారా మోక్ష మార్గం లభిస్తుం దని రాయచోటి టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం పూలుకుంటలోని మాజీ డీలర్ సీనియర్ టిడిపి నాయకుడు టోపీవల్లి సాహెబ్ హజ్ యాత్ర వీడ్కోలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు సౌదీ అరేబియాలోని మక్కా అనే ప్రదేశం ఎంతో పవిత్రమైన స్థలమని పేర్కొన్నారు.తమ జీవితంలో ఒక్కసారి అయినా మక్కాను సందర్శిం చడం అనేది వారి జీవిత ఆశయమని తెలిపారు. ముస్లింల పరమ పవిత్రమైన మక్కాను సందర్శించడం ద్వారా పుణ్యం ప్రాప్తిస్తుందని కొనియాడారు.అనంతరం ఆయన టోపీవల్లి దంపతుల ను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయ ణ రెడ్డి,పూలు కుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య,మాజీ సర్పంచులు ఈశ్వర్ రెడ్డి, భద్రప్ప నాయుడు, మహమ్మద్ రియాజ్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర భాష, క్లస్టర్ ఇంచార్జిలు సత్యారెడ్డి ,వెంకట శివారెడ్డి,మాజీ వక్ఫ్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా, మండల టిడిపి నాయకులు నాగేశ్వర రావు, రామాంజులు రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, వీర రాఘవులు, వెంకట్రామిరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగ విరూపాక్షమ్మ జాతర

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండలంలోని పడమట కోన గ్రామపంచాయతీ లోని బోరెడ్డి గారి పల్లె నందు వెలసిన శ్రీ శ్రీ విరూపాక్షమ్మ జాతర కన్నుల పండగ సాగింది శనివారం రాత్రి నుండి ప్రారంభమై బోనాల కార్యక్రమాన్ని రాయచోటి టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అట్టహాసంగా నిర్వహించారు ఆయన ఇచ్చిన విందులో ఆదివారం రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు నియోజకవర్గంలోను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి , పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా బాబు , తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు , రాజంపేట పార్లమెంట్ టిడిపి అభ్యర్థి గంట నరహరి , తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ , లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి తులసి రెడ్డి, మరియు అన్నమయ్య జిల్లా రాయచోటి తో పాటు ముఖ్య నాయకులు మరియు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలి వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్త లు, మండిపల్లి అభిమానులుతో బో రెడ్డి గారి పల్లెలో సందడి నెలకొంది చెప్పవచ్చు ఈ విందు కార్య క్రమంలో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులకు పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

2024 ఎన్నికల్లో జనసేనదే అధికారం

కౌరవసేనకు పరాభవం తప్పదు- వాలంటీర్లకు జనసేన వ్యతిరేకం కాదు- పవనన్న ప్రజాబాట లో జనసేన నాయకులు

విశాలాంధ్ర-రాజంపేట: రానున్న 2024 ఎన్నికలలో జనసేన పార్టీదే అధికారం అని, కౌరవసేన అయిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పరాభవం తప్పదని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన పవనన్న ప్రజా బాట కార్యక్రమం 100 వ రోజుకు చేరుకున్న సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ శివారులో ఉన్న ఎల్లమ్మ ఆలయం నుంచి ఆర్ అండ్ బంగ్లా, పాత బస్టాండ్ మీదుగా వజ్రం ఫంక్షన్ హాల్ వరకు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ అండ్ బి బంగ్లా వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ర్యాలీ కొనసాగిం చారు. అనంతరం వజ్రం ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాజంపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం కకావికలమైనదని అన్నారు. దౌర్జన్యాలు, దోపిడీలు, అరాచకా లు పెరిగాయని., రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని తెలిపారు. అరాచకాలపై ప్రశ్నించిన వారికి సమాధానం చెప్పలేక దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. వాలంటీర్లు జనసేనకు వ్యతిరేకం కాదని, వైసీపీ ప్రలోభాలకు లొంగి కొందరు వాలంటీర్లు పాల్పడుతున్న దురాగతాలనే జనసేన ప్రశ్నిస్తోందని అన్నారు. వాలంటీర్లు ప్రజల నుండి సేకరిస్తున్న డేటాను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని, వ్యక్తిగత సమాచారం సేకరిస్తుండడం వలన అమాయకులైన వాలంటీర్లు భవిష్యత్తులో క్రిమినల్ కేసులు ఎదుర్కోకుండా వారిని అప్రమత్తం చేయడమే జనసేన ఉద్దేశ్యమని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వారాహి యాత్ర విజయవంతం కావడంతో జనసేన ప్రభంజనాన్ని తట్టుకోలేక జనసేనకు ప్రజలలో ఉన్న ఆదరణ, అభిమానంపై బురద జల్లేందుకు వైసిపి ప్రయత్నం చేస్తోందని తెలిపారు. వైసీపీ దురాగతాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తు న్నారని, వారెన్ని కుతంత్రాలకు పాల్పడినా జనసేన ప్రభంజనాన్ని తట్టుకోలేరని అన్నారు. 2024 లో అధికారం చేపట్టేందుకు జనసేనకు కార్యకర్తలు, అభిమానులు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ ఇంచార్జ్ ముకరం చాంద్, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, లీగల్ సెల్ అధ్యక్షులు కరుణాకర్ రాజు, ఎం.వెంకటేశ్వరరావు, కత్తి సుబ్బరాయుడు, అతికారి దినేష్, ఆకుల లక్ష్మీనరసయ్య, భాస్కర్ పంతులు, పోలిశెట్టి శ్రీనివాసులు, పోలిశెట్టి రజిత, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ పరిధిలోని కంప పొదల్లో వేప చెట్లు క్రింద ఆదివారం జూదమాడుతున్న 6 మంది ని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ 7.960 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. వివరాల్లో కెళితే నల్లగుట్ట పల్లి పంచాయతీ కస్బా .బీసీ కాలనీ చెందిన. తురక రాజా. దేరంగుల చంద్ర శేఖర్. తిరుపతి ఆంజనేయులు. బండారు వెంకటేశు. తిరుపతి శివయ్యలు జూద మాడుతున్నట్లు ముందస్తు సమాచారం రావడం తో ఎస్ ఐ.కొండారెడ్డి సిబ్బందితో వెళ్లి దాడి చేసి వారిని పట్టు కుని వారి వద్ద నుంచి రూ 7.960 రూపాయలు స్వాధీ నం చేసు కుని వారి వద్ద ఉన్న 52 జోకర్స్ కార్డులను స్వాధీనం పరుచుకొని ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ.కొండారెడ్డి తెలిపారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను. ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు : చిన్నమండ్యం, సంబేపల్లి, పెనగలూరు, చిట్వేల్, పుల్లంపేట, ఓబులవారిపల్లి, కురబలకోట, తంబళ్లపల్లి, పిటిఎం, మొలకలచెరువు, బి. కొత్తకోట, నిమ్మనపల్లి, కలికిరి, వాల్మీకిపురం, కలకడ, కె.వి.పల్లి, మదనపల్లి టౌన్, పెద్దమండ్యం.

వ్రాత పరీక్ష తేది: 17-7-2023 , సమయం : ఉ॥ 10.30 గంటలకు

స్థలం : ఎన్‌జిఓ హోం, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా, రాయచోటి.

వివరాలకు: 99855 89444